'సమస్యలను గాలికొదిలేసిన ప్రభుత్వాలు'

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్సంపేట/వరంగల్‌చౌరస్తా, డిసెంబర్26: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజల సమస్యలను గాలికొదిలేశాయని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. పట్టణంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపు మేరకు చేపట్టిన రెండు విప్లవ పార్టీల విలీన సభ వాల్ పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు న్యూడెమోక్రసీ పార్టీలు విలీనం అవుతున్నందున ఈ నెల 28న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అజయ్, రైతు కూలీ సంఘం నాయకులు సాంబన్న, ఆకుతోట నాగరాజు, గొల్లేని అశోక్, దాస రవి పాల్గొన్నారు. అలాగే, 2013లో రెండుగా విడిపోయిన సీపీఐ(ఎంఎల్) న్యూడెమెక్రసీ విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో రాచర్ల బాలరాజు అధ్యక్షతన న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, గంగుల దయాకర్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు బండి కుమారస్వామి, గండ్రతి హరిబాబు, ఖాన్, కంజిత్, ఇనుముల కృష్ణ, రాజేందర్, సాంబయ్య, అక్బర్, వీరయ్య పాల్గొన్నారు.

'అంతరాలు లేని సమాజమే ధ్యేయం'

ఖిలావరంగల్: శివనగర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు

ఖిలావరంగల్/నెక్కొండ/చెన్నారావుపేట, డిసెంబర్ 26: అంతరాలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా సీపీఐ పని చేస్తున్నదని రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సీపీఐ ఆవిర్భావ వేడుకలను గురువారం శివనగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే బాషుమియా, నాయకులు పీ ప్రసాద్, కే భిక్షపతి, శ్రీనివాస్, రమేశ్, రవీందర్, బద్రీ పాల్గొన్నారు. అలాగే, శంభునిపేట గవిచర్ల క్రాస్‌రోడ్డు, బొల్లికుంటలో వేడుకలు నిర్వహించారు. నెక్కొండలో సీపీఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. నాయకులు పర్వతం ఎల్లస్వామి, ప్రవీణ్, పిట్టల బుచ్చయ్య, దబ్బెట వీరయ్య, బక్కి నర్సయ్య, ముత్యాల శ్రీలత, దూలం రజిత, చాగంటి స్వరూప, కందిక సతీశ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు. చెన్నారావుపేటలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు గుంపెల్లి మునీశ్వర్ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రధాన కార్యదర్శి పత్తి అనంతరెడ్డి, మండల సహాయ కార్యదర్శి నర్సింహ, మండల కమిటీ సభ్యులు కూతురు దామోదర్‌రెడ్డి, గట్ల కృష్ణ, ముదురు కట్టయ్య, సమ్మయ్య, బొంత కొమురయ్య, నాయకులు పాల్గొన్నారు.

పండుగ పూట.. విద్యుత్‌కు అంతరాయం

పట్టించుకోని ఎమ్మెల్యే

వర్ధంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కర్రతో ఆన్ చేస్తున్న యువకులు

కాశీబుగ్గ, డిసెంబర్ 26: వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లి ప్రాంతంలోని వైల్లవాడలో క్రిస్మస్ పండుగ రోజు విద్యుత్ సమస్యతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఈ ప్రాంతంలో సుమారు 500 కుటుంబాలు నివాసముంటున్నాయి. అధికంగా దళితులు, క్రైస్తవులు నివసిస్తున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో లోడ్ అధికం కావడంతో రోజుకు 10 నుంచి 20 సార్లు అంతరాయం కలుగుతున్నది. స్థానికులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతోపాటు కార్పొరేటర్ జన్ను షిభారాణి అనిల్, విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అయినా వారు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. బుధవారం సీబీ చర్చిలో పెద్ద ఎత్తున వేడుకలు జరుగుతున్న క్రమంలో సుమారు పదిసార్లు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. విధిలేని పరిస్థితిలో చర్చి సభ్యులే స్వయంగా ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆన్ చేసుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

టోర్నమెంట్ నిర్వహణకు రూ. 5 లక్షల విరాళం

విరాళం అందజేస్తున్న బాలకిశోర్‌రెడ్డి స్వప్నాదేవి

గీసుగొండ, డిసెంబర్ 26: జనవరి 8 నుంచి మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు వ్యాపారవేత్త అల్లం బాలకిశోర్‌రెడ్డి స్వప్నాదేవి రూ. 5 లక్షల విరాళాన్ని బుధవారం అందించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌కు వచ్చే క్రీడాకారులకు సౌకర్యాలు కల్పించేందుకు విరాళాన్ని టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంబాబుకు అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వీరగోని రాజ్‌కుమార్, రాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్రక్టిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.

NT-326623

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నెక్కొండ మున్సిపాలిటీపై నాన్చుడు ఎందుకు?

- అభివృద్ధికి స్పీడ్ బ్రేకర్లు వేసిన కాంగ్రెస్
- ఐదేళ్లు వెనక్కి వెళ్లిన నర్సంపేట నియోజకవర్గం
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

బీఆర్ఎస్ నేతలతో కలిసి సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ, డిసెంబర్ 26: నెక్కొండ మున్సిపాలిటీపై ప్రజల్లో గందరగోళం నెలకొందని, వెంటనే క్లారిటీ ఇవ్వాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలంటూ ఓ వైపు ప్రభుత్వం లీకులు ఇస్తున్న తరుణంలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీగా ఉంటుందా లేక మున్సిపాలిటీగా ఏర్పాటవుతుందో తేల్చకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు కాంగ్రెస్ నాయకులకైనా క్లారిటీ ఉందో లేదో చెప్పాలన్నారు. కేసముద్రాన్ని మున్సిపాలిటీ చేస్తామని వాగ్దానం చేసి నెరవేర్చారని, ఇక్కడ మాత్రం నాన్చుడు ఎందుకని ప్రశ్నించారు. మున్సిపాలిటీ ఏర్పాటుపై వచ్చిన అభ్యంతరాలను గౌరవించాలని, కలిసి వచ్చే గ్రామాలను తీసుకొని ముందుకు సాగాలని, జాతీయ ఉపాధిహామీ పథకం అమలుతో కూడిన మున్సిపాలిటీగా నెక్కొండను ఏర్పాటు చేయాలన్నదే బీఆర్ఎస్ డిమాండ్ అని చెప్పారు.

ముందుకు సాగని అభివృద్ధి

కాంగ్రెస్ పాలనలో నెక్కొండ మండల అభివృద్ధి ఇంచు కూడా ముందుకు సాగలేదని సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఢిల్లీకి పలు సార్లు వెళ్లి చిన్నకోర్పోలు-పెద్దకోర్పోలు గ్రామాల మధ్య ఉన్న వట్టివాగుపై రూ. 18 కోట్లను మంజూరు చేయించానని చెప్పారు. అలాగే, నాగారం-ఇంటికన్నె గ్రామాల మధ్య వట్టివాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తెచ్చి శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ హయాంలో ఆ పనులు ముందుకు సాగడం లేదని ఎద్దేవా చేశారు. ప్రతి తండాకు బీటీరోడ్లు మంజూరు చేయించానని, నెక్కొండ మండలాభివృద్ధికి వందల కోట్ల నిధులు తీసుకొచ్చానని, అందులో సగం పనులు పూర్తయినట్లు వెల్లడించారు. మిగిలిన సగం పనులకు కాంగ్రెస్ నాయకులు బ్రేకులు వేస్తున్నారని ధ్వజమెత్తారు. నెక్కొండ పీహెచ్‌సీని ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసేందుకు గత బీఆర్ఎస్ సర్కార్ రంగం సిద్ధం చేయగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రయత్నాన్ని ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదని ప్రశ్నించారు.

అభివృద్ధిపై వేం దృష్టి పెట్టాలి..

మాజీ ఎమ్మెల్యేగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా వేం నరేందర్‌రెడ్డి నెక్కొండ మండల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పెద్ది కోరారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రెండున్నరేళ్లు కరోనాతో పోరాటం చేశామని, మరో రెండున్నరేళ్లలో గతంలో ఏ ఎమ్మెల్యే చేయని రీతిలో మండలానికి రూ. వందల కోట్ల నిధులు తెచ్చామన్నారు. 50 శాతం నిధులు ఖర్చు చేయగా, మిగిలిన పనులు టెండర్లు పూర్తి చేసుకొని ముందుకు సాగినప్పటికీ కాంగ్రెస్ అటకెక్కించిందని విమర్శించారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై చిత్తశుద్ధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అధికారుల పనితీరు మరి జుగుప్సాకారంగా మారిందన్నారు. సమావేశంలో నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, న్యాయవాదులు కొమ్ము రమేశ్ యాదవ్, అబ్దుల్‌నభి, మాజీ ఎంపీపీ జాటోత్ రమేశ్‌నాయక్, మాజీ జడ్పీటీసీ లావుడ్యా సరోజా హరికిషన్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు సూరం రాజిరెడ్డి, పార్టీ నెక్కొండ పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, మాజీ వైస్ ఎంపీపీ సారంగపాణి, మాజీ సర్పంచ్ శైలాజా ప్రభాకర్, రవి, నాయకుడు దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు

'నమస్తే' కథనానికి స్పందన

నల్లబెల్లి, డిసెంబర్ 26: మూడుచెక్కలపల్లెలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఎదురుగా ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు అధికారులు బుధవారం మరమ్మతులు చేశారు. ఆశ్రమ పాఠశాల సమీపంలో కంచె లేకుండా ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో నమస్తే తెలంగాణలో ఈ నెల 25న 'ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన ఏఈ హరిబాబు తమ సిబ్బందితో ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయించారు. తాత్కాలికంగా ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ముళ్లకంపతో కంచె వేయించారు. ఇనుపజాలి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. పనులను ఆశ్రమ పాఠశాల వార్డెన్ వీరమ్మ పర్యవేక్షించారు.

గోదావరి జలాలకు పుష్పాభిషేకం చేస్తున్న హరిబాబు

పాకాలకు చేరిన గోదావరి జలాలు

ఖానాపురం, డిసెంబర్ 26: పాకాల ఆయకట్టు పరిధిలోని రైతులు యాసంగిలో పూర్తిస్థాయి వరి సాగు చేసేందుకు రామప్ప రిజర్వాయర్ నుంచి గోదావరి జలాలను విడుదల చేశారు. గురువారం పాకాలకు చేరడంతో ఐబీ డీఈ రమేశ్ ఆధ్వర్యంలో అధికారులు, నర్సంపేట ఏఎంసీ వైస్ చైర్మన్ హరిబాబు ఆధ్వర్యంలో నాయకులు పాకాలను సందర్శించారు. ఈ సందర్భంగా గోదావరి జలాలకు పుష్పాభిషం చేశారు. కార్యక్రమంలో ఏఈ రమేశ్, ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, సాగర్‌రావు, ఏ రాజు, పిండి కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఏర్పాట్లు పూర్తి

కాశీబుగ్గ, డిసెంబర్ 26: సీఎం కప్-2024 రాష్ట్రస్థాయి పోటీలకు వరంగల్‌లోని ఓసిటీ సిద్ధమైంది. శుక్రవారం నుంచి జనవరి 2వ తేదీ వరకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నారు. ఇందులో తెలంగాణ క్రీడా సంఘాలు, పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లు, స్వచ్ఛంద సంస్థలు, క్రీడాభిమానులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

ఖిలావరంగల్, డిసెంబర్ 26: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని జడ్పీ సీఈవో రాంరెడ్డి అన్నారు. ఖిలావరంగల్, శివనగర్ ప్రాంతాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గురువారం ఆయన పరిశీలించారు. సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపకమిషనర్ ప్రసన్నరాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రులకు ప్రసాదం అందజేత

మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, ఎర్రబెల్లికి ప్రసాదం అందజేస్తున్న రత్నాకర్‌రెడ్డి

రాయపర్తి, డిసెంబర్ 26: మండలంలోని బురహాన్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు కార్డూరి రత్నాకర్‌రెడ్డి బుధవారం మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావును వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల శబరి యాత్ర పూర్తి చేసుకొని తీసుకొచ్చిన ప్రసాదాన్ని రత్నాకర్‌రెడ్డి వారికి అందించి ఆశీర్వాదం తీసుకున్నారు.

108, 102 వాహనాల తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న కిరణ్ కిశోర్

వరంగల్‌చౌరస్తా, డిసెంబర్ 26: అత్యవసర పరిస్థితుల్లో క్షతగాత్రులు, రోగులను సకాలంలో దవాఖానలకు తరలించేందుకు ఎప్పటికప్పుడు వాహనాలు, పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఈఎంఆర్ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ హెచ్ఆర్ విభాగం రాష్ట్ర విభాగాధిపతి కిరణ్ కిశోర్ సూచించారు. గురువారం సీకేఎం హాస్పిటల్‌లో 102 అమ్మ ఒడి వాహనంతోపాటు 108 అంబులెన్స్‌ల రికార్డులు, వాహనాల్లో వినియోగిస్తున్న పరికరాలను తనిఖీ చేశారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ), పైలెట్లను ఉద్దేషించి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఆధునిక శాస్త్ర సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలన్నారు. తక్కువ సమయంలో రోగి లేదా క్షతగాత్రుడి వద్దకు చేరుకోగలిగితే ప్రాణాలు నిలిపే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. తనిఖీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, వరంగల్ జిల్లా అధికారి రాజ్‌కుమార్, హనుమకొండ జిల్లా అధికారి లక్ష్మణ్ పాల్గొన్నారు.

5 వేల పాటల పుస్తకం ఆవిష్కరణ

పుస్తకం ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

కాశీబుగ్గ, డిసెంబర్ 26: కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన డాక్టర్ పత్రి కుమార స్వామి ఐదు వేల చరణాలతో పాట పాడి ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి తన పాటలను వినిపించగా, సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. అలాగే, పాటల పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు.

'కేంద్రమంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలి'

నినాదాలు చేస్తున్న నాయకులు

గీసుగొండ, డిసెంబర్ 26: కేంద్రమంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని మనుగొండలో అంబేద్కర్ విగ్రహానికి బుధవారం నాయకులు క్షీరాభిషకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పి, మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు రాజేందర్, సురేశ్, ఎల్లాస్వామి, నర్సయ్య, ఆనందం, ఐలయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే సమర్థవంతంగా చేయాలి

- గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

సర్వేను పరిశీలిస్తున్న గ్రేటర్ కమిషనర్

వరంగల్, డిసెంబర్ 26 : గ్రేటర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె పలు డివిజన్లలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్వే సేకరించిన సమాచారాన్ని యాప్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. నిర్దేశిత గడువులోగా సర్వేను పూర్తి చేయాలన్నారు. డిప్యూటీ కమిషనర్లు, ఆర్ఐలు క్షేత్రస్థాయిలో ప్రతి రోజు సర్వేను పర్యవేక్షించాలని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ రవీందర్, వార్డు అధికారి జెట్టి రాజు, జూనియర్ అసిస్టెంట్ స్వాతి, ఆర్పీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తా..

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 26: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రెస్ క్లబ్‌లో స్పోర్ట్స్ మీట్-24 ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు నాయిని, రేవూరి ప్రకాశ్ రెడ్డి, మాజీ మేయర్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కార్పొరేటర్ రావుల కోమల హాజరై క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ప్రెస్‌క్లబ్ ప్రహరీ పనులకు శంకుస్థాపన చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు తాను కట్టుబడి ఉన్నానని, నిరంతరం అందరికీ అందుబాటులో ఉండి పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

వర్ధన్నపేట/కాశీబుగ్గ, డిసెంబర్ 26: వర్ధన్నపేటమండలంలోని ఇల్లంద శివారులో బైక్ అదుపు తప్పి పడిపోవడంతో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం సాయంత్రం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. వరంగల్ నుంచి వర్ధన్నపేట వైపు రాయపర్తి మండలం కాట్రపల్లికి చెందిన బూడిద సదానందం బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో లక్ష్మీ గార్డెన్స్ వద్ద అదుపుతప్పి పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. అంతేకాకుండా వర్ధన్నపేట మండలంలోని కట్రాల శివారులో మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతున్న కడారిగూడెం గ్రామానికి చెందిన దోపతి దామోదర్ రెడ్డి(54) గురువారం మృతి చెందాడు. అతడికి భార్య రజిత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అలాగే, వరంగల్ 19వ డివిజన్ కాశీబుగ్గ ఓసిటీ రోడ్డులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అతడిని అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

పత్తి లోడ్‌తో వెళ్తున్న వాహనం బోల్తా..

ఖానాపురం: పత్తి లోడ్‌తో వెళ్తున్న టాటాఏస్ వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో ఇద్దరు హమాలీలకు గాయాలైన ఘటన మండలంలోని బుధరావుపేట శివారులో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మంగవారిపేటకు చెందిన ఓ పత్తి వ్యాపారి స్థానికంగా పత్తి కొనుగోలు చేసి వరంగల్‌కు తరలించాడు. వరంగల్ ఎనుమాముల మార్కెట్ యార్డుకు సెలవు కావడంతో తిరిగి మంగళవారిపేటకు వస్తున్న క్రమంలో బుధరావుపేట శివారులో టాటాఏస్ వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో వాహనంలో ఉన్న మారబోయిన మల్లేశ్, పుల్లయ్య గాయపడగా, మేకల రవి, దూడల రమేశ్‌కు అదృష్టశాత్తు గాయాలు కాలేదు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

పర్వతగిరి: మండలంలోని గోపనపెల్లికి చెందిన గీత కార్మికుడు కారింగుల అశోక్ తాటిచెట్టు పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డారు. అశోక్ గురువారం కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కగా, జారి కిందపడిపోయాడు. వెంటనే స్థానికులు అతడిని ఆసుపత్రికి తరలించారు.

ఉరేసుకొని దంపతుల ఆత్మహత్య

కుటుంబ కలహాలతో బలవన్మరణం.. అనాథలైన పిల్లలు

గిర్మాజీపేట, డిసెంబర్ 26: కుటుంబ కలహాలతో ఉరేసుకొని దంపతులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ ఎంఏ షుకూర్ తెలిపారు. ఓని రమేశ్(35), తిరుపతమ్మ(30) దంపతులు తమ పిల్లలు గౌతమ్, గణేశ్‌తో కలిసి లక్ష్మీపురంలో నివాసముంటున్నారు. బుధవారం రాత్రి భార్యాభర్తలు గొడవపడ్డారు. ఇద్దరు పిల్లలు నిద్రించిన తర్వాత రమేశ్, తిరుపతమ్మ ఇంట్లోని సీలింగ్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడి అన్న ఎల్లస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు. కాగా, గౌతమ్, గణేశ్ రోదనలు మిన్నంటాయి.

కాశీబుగ్గలో యువకుడు..

కాశీబుగ్గ: ఉరేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వరంగల్ 20వ డివిజన్ కాశీబుగ్గ పద్మనగర్‌లో గురువారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. పద్మనగర్‌కు చెందిన నామని రాజేశ్(26) కాశీబుగ్గలోని ఓ డిస్ట్రిబ్యూటర్ వద్ద ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గురువారం ఉదయం షాపునకు వెళ్లి సాయంత్రం 5 గంటలకు ఇంటికి తిరిగి వచ్చాడు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు ఇంటి తలుపులు తట్టగా లోపల గొల్లెం పెట్టి ఉంది. ఎంత పిలిచినా అతడు తలుపులు తీయకపోవడంతో వంటరూమ్ కిటికీలో నుంచి చూడగా, వేలాడుతూ కనిపించాడు. వెంటనే కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు తలుపులు పగులగొటి లోపలికి వెళ్లి చూడగా, అప్పటికే మృతి చెందాడు. ఇంతేజార్‌గంజ్ పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అప్పుల బాధతో కొమ్మాలలో మహిళ..

కేత(ఫైల్)

గీసుగొండ: అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన కొమ్మాలలో జరిగింది. సీఐ మహేందర్ కథనం ప్రకారం.. గజ్జిమేకల కేత(30) తన భర్త నాగరాజు, కుటుంబ సభ్యులతో కలిసి 15 ఏళ్ల క్రితం ఖానాపురం మండలం అశోక్‌నగర్ నుంచి కొమ్మాల గ్రామానికి వలస వచ్చి జీవనం సాగిస్తున్నారు. భర్త హమాలీ పనులు చేస్తుండగా, కేత వ్యవసాయ పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గతంలో డ్వాక్రా రుణాలు, ప్రైవేట్ వ్యక్తుల వద్ద వడ్డీకి తెచ్చిన అప్పులు అధికం కావడంతో ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. దీంతో మనస్తాపం చెందిన కేత ఈ నెల 24న ఇంట్లో గడ్డి మందు తాగింది. స్థానికులు ఆమెను అంబులెన్స్‌లో ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందింది. మృతురాలి సోదరి హైమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తె